# 81- మనిషి మరణం పట్ల పెడబొబ్బలు, (విధివ్రాతపై) అసంతృప్తి చెందకుండా కన్నీరు కార్చుట తప్పు కాదు

عن أنس بن مالك ﵁ قال: دخلنا على أبي سيف القين . وكان ظئرا لإبراهيم . فأخذ رسول الله ﷺ إبراهيم فقبّله وشمّه، ثم دخلنا عليه بعد ذلك . وإبراهيم يجود بنفسه فجعلت عينا رسول الله ﷺ تذرفان، فقال عبد الرحمن بن عوف ﵁: وأنت يا رسول الله ؟! فقال ﷺ : **((إن العين تدمع والقلب يحزن ولا نقول إلا ما يُرضِي ربَّنا، وإنا لفراقك يا إبراهيم لمحزونون))**

అనసుబ్ను మాలిక్ రజియల్లాహు అన్హు కథనం, మేము అబూ సైఫ్ అల్ ఖైన్ వద్దకు వచ్చాము. – అతను ప్రవక్త కుమారుడైన ఇబ్రాహీంకు పాలసంబంధిత తండ్రి– ప్రవక్త ﷺ ఇబ్రాహీంను ఎత్తుకొని ముద్దుపెట్టారు, ఆఘ్రాణించారు. ఆ పాటికి మేము అక్కడికి చేరుకున్నాము. ఇబ్రాహీం అవసాన దశలో ఉన్నాడు. ప్రవక్త ﷺ కళ్ళ నుండి అశ్రువులు కారాయి. అలా చూసిన అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజియల్లాహు అన్హు 'మీరు కుడా (ఏడుస్తున్నారా) ప్రవక్తా! అని అడిగారు. "**కంటి నీరు కారుతాయి. మనుస్సు బాధపడుతుంది. మా ప్రభువు సంతృప్తి పడే మాటలు తప్ప మరేవీ పలుకము. ఇబ్రాహీం నీవు మాతో దూరమైనందుకు మాకు బాధగా ఉంది**" అని ప్రవక్త ﷺ చెప్పారు. (బుఖారి).

عن أسامة بن زيد ﷺ قال: أرسلتْ بنتُ النبي ﷺ: إنّ ابني قد احتُضر فاشهدها، فأرسل يُقْرِئُ السلام ويقول: **((إن للّه ما أخذ وله ما أعطى وكل شيء عنده بأجل مسمًّى، فلتصبر ولتحتسب))**، فأرسلت تقسم عليه ليأتينّها، فقام ومعه سعد بن عبادة ومعاذ بن جبل وأبيّ بن كعب وزيد بن ثابت ورجال رضي الله عنهم، فرُفِع إلى النبي ﷺ الصبيّ فأقعده في حجره ونفسه تقعقع، ففاضت عيناه ﷺ، فقال سعد: يار سول الله ما هذا؟ قال: **((هذه رحمة جعلها الله في قلوب من شاء من عباده، وإنما يرحم الله من عباده الرحماء))**

ఉసామ బిన్ జైద్ కథనం: ప్రవక్త ﷺ కుమార్తెలలో ఒకరు 'నా కొడుకు చావు బ్రతుకుల్లో ఉన్నాడు. మీరు వెంటనే ఇంటికి వచ్చేయండి' అని ప్రవక్త ﷺ కు (ఒక వ్యక్తి ద్వారా) కబరు చేశారు. అయితే ప్రవక్త ﷺ సలాం తెలిపి, దానికి సమాధానంగా "**అల్లాహ్ వెనక్కి తీసుకునేది అయనదే, తాను ప్రసాదించినది కూడా ఆయనదే. ఆయన ప్రతి వస్తువుకు ఒక గడువు (జీవితకాలం) నిర్ణయించాడు. అందువల్ల (ఈ విషాద సంఘటన పట్ల) నీవు సహనం వహించి, పుణ్యాన్ని ఆశించు**" అని చెప్పి పంపారు. ప్రవక్త ﷺ కుమార్తె ప్రమాణం చేసి 'మీరు తప్పక రావాలి' అని

మళ్ళీ కబురు పంపారు. దాంతో ప్రవక్త ﷺ సఅద్ బిన్ ఉబాద, ముఆజ్ బిన్ జబల్, ఉబై బిన్ కఅబ్, జైద్ బిన్ సాబిత్ మరి కొందరు సహచరుల్ని (రజియల్లాహు అన్హుం) వెంట బెట్టుకొని వెళ్ళారు. పిల్లవాడ్ని ఆయన దగ్గరకు తీసుకువచ్చారు. ఆ పసివాడి ఊపిరి కొట్టుమిట్టాడుతుంది. ఆ పరిస్థితి చూసి ప్రవక్త ﷺ కంటతడి పట్టారు. అప్పుడు సఅద్ బిన్ ఉబాద రజియల్లాహు అన్హు (ఆశ్చర్యపోయి చూస్తూ) ప్రవక్తా! ఇదేమిటి (మీరు దుఃఖిస్తున్నారు)?' అని అడిగారు. దానికి ప్రవక్త ﷺ ఇలా చెప్పారుః "**ఇది అల్లాహ్ తను కోరినదాసుల హృదయాల్లో ఉంచిన కారుణ్యం. తోటి మానవుల్ని కరుణించే వారినే అల్లాహ్ కరుణిస్తాడు**". (బుఖారి, ముస్లిం).

## విశేషాలుః

1- సంతాపం, పెడబొబ్బలు లాంటివి లేకుండా మరియు విధివ్రాతపై అసంతృప్తి చెందకుండానూ మృతుని పట్ల కన్నీరు కార్చుట తప్పు కాదు.

2- ప్రవక్తది కారుణ్యం మరియు దాక్షిణ్యంగల హృదయం.